

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా

మంగళవారం,27 జనవరి 2026 | 8 పేజీలు


## కోనసీమలో

# మువ్వన్నెల రెపరెపలు





## ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

- రాజ్యాంగ విలువలే దేశ ప్రగతికి మూలాధారం: జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్
- పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల కవాతు, శకటాల ప్రదర్శన
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందజేశారు

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** భారత రాజ్యాంగం దేశానికి సార్వభౌమత్వం, సమానత్వం, న్యాయం మరియు స్వేచ్ఛఅనే గొప్ప విలువలను ప్రసాదించిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక జి.ఎం.సి. బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగావిచ్చేసి,జాతీయపతాకాన్ని ఆవిష్కరిం చారు.అనంతరంసాయుధ దళాల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

**అభివృద్ధి పథంలో కోనసీమ**

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రసంగించారు. "1950లో రాజ్యాంగాన్ని స్వీకరించడం ద్వారా మనం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించాం. రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, సామాజిక ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని ఆయన అన్నారు.

**రంగాలవారీగా పురోగతి:**విద్య,వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత మరియు మౌలిక సదుపాయాల కల్పనలో జిల్లా గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆయన వివరించారు.

**అంకితభావం:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేర్చడంలో జిల్లాయంత్రాంగంనిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు.

**ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన - విజేతలు వీరే:**
జిల్లా ప్రగతిని ప్రతిబింబించేలా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

- తరువాయి 2లో..

## అభివృద్ధి పథంలో కాకినాడ

# సంక్షేమ పాలనకు అద్దం

- గణతంత్ర వేడుకల్లో జిల్లా ప్రగతిని వివరించిన ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్



**ఉమ్మడిగోదావరిజిల్లాలసూర్యబ్యూరో:** కాకినాడ జిల్లా సర్వతోముఖాభివృద్ధి, సర్వజన సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన జిల్లా అభివృద్ధి నివేదికను ప్రజలకు వివరించారు.
అన్నదాతకు అండగా : రబీ సీజనులో రైతులకు రూ.4,830 కోట్ల పంట రుణాలు, 'అన్నదాత సుఖీభవ' ద్వారా 1.51 లక్షల కుటుంబాలకు రూ.202 కోట్ల పెట్టుబడి సాయం అందించామన్నారు. ఖరీఫ్ ధాన్య సేకరణ ద్వారా రైతుల ఖాతాల్లో రూ.648 కోట్లు జమ చేశామని తెలిపారు.మహిళా సాధికారత - విద్య 'తల్లికి వందనం' పథకం కింద రూ.363.11 కోట్లు పంపిణీ చేయడంతో

- తరువాయి 2లో..

## మువ్వన్నెల రెపరెపలు..

# మురిసిన రాజమహేంద్రి..

-ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

గణతంత్ర ఫలాలు అందరికీ అందడమే నిజమైన స్వాతంత్ర్యం : ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘా స్వరూప్






**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ (సూర్య ప్రతినిధి):** చారిత్రక రాజమహేంద్రిగడ్డపై 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానందేశభక్తి నినాదాలతో హోరెత్తింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి, సామాన్యుడికి స్వేచ్ఛా వాయువులు అందిస్తూ 77 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

**గౌరవ వందనం..ప్రగతి సందేశం.**ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘాస్వరూప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,పోలీసు దళాలనుండి గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.."77ఏళ్ల క్రితంమనరాజ్యాంగ నిర్మాతలు కన్నకలలు నేడు సాకారం అవుతున్నాయి. అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వ్యక్తికీ, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చేరినప్పుడే అది నిజమైన రిపబ్లిక్.జిల్లాలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనలో మనం సాధించిన ప్రగతి గర్వించదగ్గది" అని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో పోలీసుల

- తరువాయి 2లో..

## తూరంగిలో విమల్ గోల్డ్ సిగరెట్ల రాకెట్

# విజిలెన్స్ పంజా !





నిందితుడు అప్పారావు



తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

- అప్పారావు ఓ నివాసమే అడ్డాగా నకిలీ దందా..
- గుట్టురట్టు చేసిన విజిలెన్స్ అధికారులు..
- రూ.కోట్లలో అన్‌బ్రాండెడ్ సిగరెట్ల స్టాక్ సీజ్
- లక్షల్లో ప్రభుత్వ టాక్స్‌కి ఎగనామాలు!
- నిందితుడు అప్పారావుపై గతంలో కూడా అనేక కేసులు!
- ఇంద్రపాలెం పోలీసులు అదుపులో నిందితుడు అప్పారావు.. కేసు నమోదు

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

కాకినాడ రూరల్ తూరంగి గ్రామం వేదికగా సాగుతున్న విమల్ గోల్డ్ సిగరెట్ల అక్రమ రాకెట్‌ను విజిలెన్స్ అధికారులు ఛేదించారు. గత కొన్నాళ్లుగా గుట్టుచప్పుడు కాకుండాసాగుతున్నఈనకిలీ రవాణాపై పక్కా సమాచారం అందుకున్న అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీ ఎత్తున నిల్వ ఉంచిన సిగరెట్‌స్టాక్‌నుఅధికారులు గుర్తించారు.

**అప్పారావు అదుపులోకి.. భారీగా స్టాక్ సీజ్:**
తూరంగికి చెందినఅప్పారావు అనే వ్యక్తి తన నివాసం మరియు సమీపంలోని గోదాములను కేంద్రంగా చేసుకుని ఈరాకెట్‌ను నడిపిస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఎటువంటి బిల్లులు లేని, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా తరలించిన విమల్ గోల్డ్ సిగరెట్‌లతోపాటు ఇతరనాన్‌బ్రాండెడ్ కంపెనీల సిగరెట్‌లను గుర్తించి అధికారులుస్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రమారమీ 1.5 కోట్ల రూపాయల వుంటుంది. ప్రధానంగా

- తరువాయి 2లో..

# బాధిత కుటుంబాలకు అండగా మంత్రి వాసంశెట్టి సుభాష్




**– అనారోగ్య మహిళకు, రోడ్డు ప్రమాద బాధితునికి రూ. 70 వేల ఆర్థిక సాయం**

**రామచంద్రపురం/కె. గంగవరం నుంచి సూర్య బ్యూరో :**కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో తనకు తానే సాటి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరోసారి చాటుకున్నారు. మానవతా దృక్పథంతో స్పందిస్తూ ఇద్దరు బాధితులకు మొత్తం రూ.70 వేల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు.

అనారోగ్య మహిళకు రూ. 30 వేల భరోసా

రామచంద్రపురం రూరల్ వెలంపాలెం గ్రామానికి చెందిన కొండపల్లి కామేశ్వరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె దీనస్థితిని స్థానిక నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి రూ.10 వేల సహాయాన్ని ప్రకటించారు. అదే సమయంలో వెలంపాలెం గ్రామానికి చెందిన అద్దంకి అర్జున్ తన చిన్న కుమారుడు జస్వంత్ పుట్టినరోజును పురస్కరించుకుని మరో రూ.20 వేలు విరాళంగా ముందుకు వచ్చారు. ఈ రెండు మొత్తాలను కలిపి రూ.30 వేలను మంత్రి సుభాష్ చేతుల మీదుగా బాధిత మహిళకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముప్పనపల్లి గణేష్, టేకుమూడి సత్యనారాయణ, చోడిశెట్టి శివాజీ, కర్ర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి రూ. 40 వేల ఆర్థిక సాయం

మరో ఘటనలో, కె. గంగవరం మండలం సత్యవాడ గ్రామానికి చెందిన జనసైనికుడు జొన్నగంటి సత్యనారాయణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన కాకినాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్, బాధితుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి చికిత్స నిమిత్తం రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంత్రి చూపిన ఈ చొరవపై బాధితుని కుటుంబ సభ్యులు మరియు కూటమి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలాది శ్రీను, పామర్తి ఆనందరావు, తోట వెంకన్న, సలాది రమేష్, దేవరపల్లి చక్రి తదితరులు పాల్గొన్నారు.

# మొదటిసారిగా ఉత్తమ అవార్డు పొందిన చింతూరు ఇద్దరు మండల ఎంఈఓలు



**చింతూరు, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా (రంపచోడవరం)లోని చింతూరు మండలంలో పనిచేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు మొదటి సారిగా అవార్డు పొందారు. చింతూరు మండలంలో పనిచేస్తున్న వి.వి.లక్ష్మీనారాయణ, జి.వెంకటేశ్వర్లు, ఇద్దరికీ ఒకేసారి రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారి అవార్డు రావడం విశేషం, ఇప్పటివరకు ఏ మండలంలో ఈ విధమైన అవార్డ్స్ అందుకోలేదు. మొదటిసారిగా చింతూరు మండలంలోని ఇద్దరు ఎంఈఓ లను ఉత్తమ ఎంఈఓగా ఎంపిక చేయడం విశేషం. ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులకు ఉత్తమ అవార్డులు పొందటం పట్ల విద్యాశాఖ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఎంఈఓ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయమై ఎంఈఓలతో మాట్లాడగా ఈ అవార్డు స్ఫూర్తిగా తీసుకొని మండలాన్ని ఇంకా ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.

## గొల్లపల్లిని పరామర్శించిన ఎమ్మెల్సీ కుడిపూడి



**రావులపాలెం,మేజర్న్యూస్ :** ఇటీవలే శస్త్రచికిత్స చేయిం చుకుని, విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రివర్యులు, రాజోలు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి గొల్లపల్లి సూర్యారావుని సోమవారం రావులపాలెంలో అయన స్వగృహంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– పలువురు అధికారులకు ఉత్తమ ప్రశంస పత్రాలు**

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు ఐటీడీఏ పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యలయాలు, విద్య సంస్థలు, రెవి న్యూ, మండల పరిషత్, డివిజనల్ పంచాయతీ కార్యాల యం, అటవీ శాఖ, గ్రామపంచాయతీ కార్యాలయాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రైవేటు కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చింతూరు ఐటీడీఏలో ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. చింతూరు డివిజన్లోని 4 మండలాల పరిధిలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలను ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందజేశారు. వీరిలో చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్ఐ రమేష్, ఎంపీడీవో శ్రీనివాస్ దొర, మండల విద్యాధికారులు ఇద్దరు, పలువురు అధికారులు సిబ్బంది ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.××ఖ

# చింతూరు ఎపిజిబి మేనేజర్‌కు ఉత్తమ అవార్డు

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరులోని ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామావతు శ్రీనివాసరావు బ్యాంక్ నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డు ప్రకటించింది. ఈ మేరకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పిఓ బచ్చు స్మరణ్ రాజ్ చేతులమీదుగా అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఓయస్‌డి పంకజ్ గనోరే, డీఎఫ్ఓ శివకుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు ఏ ఎస్పీ, రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అవార్డు పొందిన మేనేజర్ శ్రీనివాసరావును బ్యాంకు సిబ్బంది అభినందించి, ప్రశంసించారు.



# కోనసీమలో మువ్వన్నెల రెపరెపలు

**మొదటిపేజి తరువాయి**

ప్రథమ బహుమతి వ్యవసాయ, ఉద్యాన శాఖ శకటం, ద్వితీయ బహుమతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, తృతీయ బహుమతి స్థానిక పురపాలక సంఘం 'అన్నా క్యాంటీన్' శకటం నిలిచాయి.

**సాంస్కృతిక కేళీ.. ప్రతిభకు పట్టం**

విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.**ప్రథమ:** అమలాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, **ద్వితీయ:** ఆదిత్య స్కూల్,తృతీయ: పి. గన్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్, మిగిలిన 4 పాఠశాలలకు ప్రత్యేక అవార్డులను అందజేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 441 మంది ఉద్యోగులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. "గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు.. అది మన హక్కులు, బాధ్యతలను గుర్తు చేసే పవిత్ర రోజు అని జిల్లా కలెక్టర్." ఆర్.మహేష్ కుమార్ ఐఏఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, డి.ఆర్.ఓ కె.మాధవి, ఆర్డీవోలు పి.శ్రీకర్, దేవరకొండ అఖిల, ఇతర జిల్లా స్థాయి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో కాకినాడ సంక్షేమ పాలనకు అద్దం

**మొదటిపేజి తరువాయి**

పాటు, మెగా డీఎస్సీ ద్వారా 1,237 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో 104 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని పేర్కొన్నారు.

**పరిశ్రమలు & మౌలిక వసతులు :** కాకినాడలో రూ.13 వేల కోట్ల పెట్టుబడితో 'ఎఎం గ్రీన్‌అమ్మోనియా ప్లాంట్'కు శంకుస్థాపన జరిగిందని, సీఐఐ సమ్మిట్ ద్వారామరో రూ.58,850కోట్ల పెట్టుబడులు రానున్నాయనితెలిపారు. 62,471 ఇళ్లనిర్మాణం వేగంగా జరుగుతోందని, వచ్చే ఉగాదికి 20,415 ఇళ్లు సిద్ధమవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, డీసీఎంఎస్ చైర్మన్ పి.చంద్రమౌళి, జిల్లా ఎస్పీ బిందు మాధవ్,అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డీఆర్వో జె.వెంకట రావు, మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణ, ఇతర జిల్లా అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మువ్వన్నెల రెపరెపలు.. మురిసిన రాజమహేంద్రి..

**మొదటిపేజి తరువాయి**

కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**–కనువిందు చేసిన పరేడ్**

పరేడ్‌కమాండర్‌పి.సంజీవ్‌కుమార్ ఆర్ఐ నేతృత్వంలో జరిగినఈపరేడ్‌క్రమశిక్షణకుమారుపేరుగా నిలిచింది.

**వివిధ దళాల భాగస్వామ్యం:** జిల్లాఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్,మరియు ఉమెన్ పోలీస్ కంటింజెంట్లు తమ నైపుణ్యాన్ని చాటాయి.

**–యువత జోష్ :** ఎన్సీసీ బాయ్స్ మరియు గర్ల్స్,రెడ్‌క్రాస్,హోమ్‌గార్డ్స్ బృందాల కవాతు దేశభక్తిని పెంపొందించింది.

**–సంగీత ఝరి** : బ్యాండ్ మాస్టర్ కె.చిట్టిబాబు నేతృత్వంలోని పోలీసు బ్యాండ్ బృందం వినిపించిన దేశభక్తి గీతాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రుడాచైర్ పర్సన్‌బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, ఇతర ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. చివరగా, వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, పరేడ్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన బృందాలకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.

## తూరంగిలో విమల్ గోల్డ్ సిగరెట్ల రాకెట్ విజిలెన్స్ పంజా !

**మొదటిపేజి తరువాయి**

యువతను, కూలీలను లక్ష్యంగా చేసుకుని ఈనాణ్యతలేని సిగరెట్లను మార్కెట్లోకి తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

**పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు:**

దాడుల అనంతరం విజిలెన్స్ అధికారులు నిందితుడు అప్పారావును అదుపులోకి తీసుకున్నారు. సీజ్ చేసిన సరుకుతో పాటు నిందితుడిని తదుపరి చర్యల కోసం పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఈ దందా వెనుక ఇంకా ఎవరెవరి హస్తం ఉంది? ఈ విమల్ గోల్డ్ నకిలీ ప్యాకెట్ల నెట్‌వర్క్ ఎక్కడి నుండి సాగుతోంది? అనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేశారు.

ప్రజారోగ్యంతో చెలగాటం:

తక్కువ ధరకే వస్తున్నాయని ఇటువంటి నకిలీ బ్రాండ్లను కొనుగోలు చేయడం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి ముప్పులు పొంచి ఉన్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. అక్రమంగా నిల్వ ఉంచినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి విచ్చేశారు. ఎన్ఎస్–ఎస్, యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్లు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో డాక్టర్ సుగుణా రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణా రెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పౌరుడు దేశభక్తితో మెలగాలని, యువత స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను చదివి వారిని మార్గదర్శకంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందని కృషి, పట్టుదల, క్రమశిక్షణతో విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో జరుగుతున్న రిపబ్లిక్ డే వేడుకల కవాతు చేస్తున్న ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ జాతీయ జెండా ఎప్పుడు రెపరెపలాడుతూ, ఆరోగ్య భారత్ ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలవాలని అన్నారు.

శాస్త్ర సాంకేతిక రంగాలలో అపారమైన పరిశోధనలు జరిగాయని, అటువంటి గొప్ప పరిశోధకులను తయారుచేసిన ఘనత అధ్యాపకులదేనని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. దేశం మరింత ఆర్థిక పురోగతి సాధించే విధంగా యువత కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వాలంటీర్లు డైరెక్టర్ డాక్టర్ నాయుడు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శ్రీమతి డి బ్యూలా, మహమ్మద్ షాహిద్దీన్, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, నాగ శ్రీకాంత్, జె గణేష్,శ్రీమతి సత్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు,డి అశ్విని, ఎం శ్రీనివాస్, శ్రీమతి సురేఖ మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో మౌలిక వసతులు


**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ముఖ ద్వారమైన జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏలేశ్వరం డిఎం జీవి సత్యనారాయణ తగు చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా ప్రయాణికులకు అవసరమయ్యే 17 బెంచీలు, 8 ఫ్యాన్‌లు ఉన్నాయి. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ప్రయాణికులకు ఫిల్టర్ వాటర్ అందించేందుకు స్థానిక ఎమ్మెల్యేను డిపో మేనేజర్ అడగ్గా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రయాణికులకు త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులతో కాంప్లెక్స్ ఆవరణ శుభ్రపరుస్తూ ఎక్కడ చెత్త లేకుండా పనులు చేయిస్తున్నారు. మరుగుదొడ్ల విషయంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తగు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఆర్టీసీ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆర్టీసీ కాంప్లెక్స్ రిపేర్లు చేయించి రంగులు వేయిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు టైం ప్రకారం బస్ సర్వీసులు నడిపిస్తూ సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్సు పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా జగ్గంపేట ఆర్టీసీ పరిధిలో ప్రయాణికులను వరుస




క్రమంలో ఎక్కించేందుకు ఐవిఆర్ఎస్ ఉద్యోగి ఒకరు ఉండగా ఏలేశ్వరం డిపో నుంచి సూపర్వైజర్‌ను అదనంగా వేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు.

కాంప్లెక్స్‌లోకి బస్సులు లోపలకు బయటకు వెళ్లే మార్గ మధ్యలో చిరు వ్యాపారాలు అడ్డంగా వాహనాలు పెట్టకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# త్యాగధనులకు నీరాజనం.. సమరయోధుల వారసులకు ఘనసత్కారం..



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు దళాల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన సమరయోధుల త్యాగాల వల్లే నేడు మనకు స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య పాలన లభించిందని, వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల వారసులైన మారి రామతులసి, నెక్కంటి ఆదినారాయణ, ఎ.కృష్ణ వర్మ, క్రొవ్విడి భాస్కరరావు, కందుల బాబు రాయుడు తదితరులను కలెక్టర్ శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పోలీసు, ఎన్‌సీసీ బృందాల కవాతు దేశభక్తిని చాటిచెప్పింది.

# ఎంపిడిఓ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

– పాల్గొన్న ఎంపిడిఓ, ఎంపిపి



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** ఎంపిడిఓ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ జాతి పిత గాంధీజీ, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిపి పెంకే సత్యవతి పాల్గొన్నారు. ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మత రాజ్యాంగ నిబంధనల ద్వారా మన జాతి స్ఫూర్తికి, దేశ ఐక్యతకు పునాది వేశారని, ఎందరో త్యాగధనులు, ప్రాణత్యాగాల ఫలితాలు మనం అనుభవిస్తున్నామని, దేశ సర్వతోముఖాభివృద్ధికి విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు తొడ్పాడలన్నారు. అనంతరం ఉత్తమ పనితీరు కనబరిచిన పంచాయతీ అధికారులు డి.సూర్య నారాయణరెడ్డి, బి.ఈశ్వరరావు, వి.కళావతి, కె.దత్తు, మరియు మండల కార్యాలయ సిబ్బంది ఎస్.మహేష్‌బాబు, జె.ఎ. ఎం.యేలిరాజు, టైపిస్ట్ సిహెచ్.సుధాకర్, ఎంసిఓ ఎం.లీల లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ (పి.ఆర్) జి.వి.శేఖర రెడ్డి, డిప్యూటి ఎంపిడిఓ (జి.ఎస్.డబ్ల్యూ.ఎస్) వై.శ్రీహరి, ఎంఇఓలు ప్రభాకర శర్మ, వి.ఆర్.కె.చౌదరి, వి.బి.జి.రామ్‌జీ ఎపిఓ సుధీర్, జె.ఇ. సతీష్, పంచాయతీ కార్యదర్శులు, విబిజి రామ్‌జీ కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంఎంసి ఉన్నత శ్రేణి సెక్రటరీ శ్రీనివాస్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని వ్యవసాయ మార్కెట్ కమిటి ఉన్నతశ్రేణి కార్యదర్శి డి.శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. దీనికి ముందుగా జాతిపిత గాంధీజీ, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు ఉన్నతశ్రేణి కార్యదర్శి డి.శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉన్నతశ్రేణి కార్యదర్శి డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల న్నిటిలో భారత రాజ్యాంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, భారత రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ నిబంధనల ద్వారా మన జాతి స్ఫూర్తికి, దేశ ఐక్యతకు బలమైన పునాదులు వేశారని, దేశ సర్వతోముఖాభివృద్ధికి విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజలు తొడ్పడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నూనె రామారావు, వ్యవసాయ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు మాదిరెడ్డి చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు, కార్యాలయ సిబ్బంది కె.వి., షణ్ముఖ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు





**– గణతంత్ర వేడుకల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఎందరో మహానుభావుల త్యాగ ఫలితాలు వల్లే దేశానికి స్వాతంత్ర్యం రావడం జరిగిందని, మహానుభావులందరిని గుర్తు చేసుకుంటూ దేశ అభివృద్ధికి అందరు సమిష్టిగా కృషి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం ఇన్చార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముువ్వన్నెల జాతీయ జెండాను జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ ఎగరవేసారు. అదేవిధంగా జెండా వందనం రంపచోడవరం సబ్ కలెక్టర్, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్, ఓఎస్డి పంకాజ్ కుమార్ మీనా, చింతూరు ఏఎస్పీ బి.హేమంత్, డీఎఫ్ఓ శివకుమార్ గంగల్, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి సాయి ప్రశాంత్, సీతారాం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తులు దేశం కోసం ప్రాణాలర్పించి స్వాతంత్ర్యాన్ని 1947 ఆగస్టు 15న తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా 26 జనవరి 1950 సంవత్సరంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమల్లోకి రావడం జరిగిందన్నారు. భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగం అమలు జరుగుతుందని,అదేవిధంగా బడుగు బలహీనవర్గాల వారి కోసం రిజర్వేషన్లు రాజ్యాంగం ద్వారా అమలు జరుగుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు ప్రత్యేక హక్కులు ఏర్పాటుచేసి గిరిజనుల అభివృద్ధి కొరకు ఐటీడీఏలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయనతెలిపారు.అలాగే పోలవరం రంపచోడవరం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. ముందుగా ముఖ్య అతిథుల అయినటువంటి పోలవరం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పోలీస్ కవాతును పోలీసు వాహనం ద్వారా స్వీకరించారు. అదేవిధంగా ఆర్మడ్ డిఎస్పి ఆధ్వర్యంలో మూడు ప్లటున్స్ ద్వారా మార్చ్‌పాస్ట్‌ను జాయింట్ కలెక్టర్ వారితోపాటు ముఖ్య అతిథులు పోలీసు వందనాన్ని స్వీకరించారు.

స్వతంత్ర సమరయోధులు ద్వారబంధాల చంద్రయ్య మునిమనువలు సత్యనారాయణ, ద్వారబంధాల శివ, ద్వారబంధాల వెంకట రమణ, గంటం దొర మనవలైనటువంటి పండ ఆదినారాయణ దొర, మల్లు దొర మనవడు కుంజం వెంకటేశ్వర్లు దొర, అల్లూరి సీతారామరాజు మనవలు శ్యామల వెంకటరామయ్యకు జాయింట్ కలెక్టర్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి, రంప చోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, రాష్ట్ర ఎస్టి కమిషన్ మెంబర్ గొర్లె.సునీత, ఏఎస్పి పంకాజ్ కుమార్ మీనా, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ సన్మానించడం జరిగింది. అదేవిధంగా నూతన పోలవరం జిల్లాలో వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించినటువంటి అధికారులకు సిబ్బందికి సుమారు 200 మందికి ప్రశంస పత్రాలు, అదేవిధంగా పోలీస్ శాఖలో పనిచేయుచున్న అధికారులకు సిబ్బందికి పోలీస్ మెడల్స్ ముఖ్య అతిథులు అందజేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో 9 పాఠశాలలు పాల్గొనగా మొదటి ప్రైజు ఇర్లపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలకు, రెండో ప్రైజ్ డీఎడ్ కాలేజీ రంపచోడవరంనకు, మూడో బహుమతి ఆశ్రమ హై స్కూల్ బాయ్స్ రంపచోడవరంనకు ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరిగింది. అదేవిధంగా వివిధ శాఖల శకటాలు ప్రదర్శనలో 11 శాఖలు పాల్గొనగా మొదటి ప్రైజు డిఆర్డిఏ వెలుగుకు, రెండో బహుమతి మెడికల్ అండ్ హెల్త్ డీఎంహెచ్వో కు, మూడో బహుమతి ఏపీ ఈ పి డీసీఎల్ కు ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి జి.సాయి ప్రశాంత్, ఏపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ, డిప్యూటీ డైరెక్టర్లు రుక్మండయ్య, షరీఫ్, జిల్లా పంచాయతీ అధికారి కె.కోటేశ్వరరావు, డీఎంహెచ్వో పి.సరిత, డీఈవో వై. మల్లేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, బి.వి.రమణ, రవికుమార్, ఐటీడీఏ పరిపాలన అధికారి ఎర్రం శెట్టి రాజు, ఎస్ఓ మార్తమ్మ, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, ఏడిఏలు సావిత్రి, రామమోహన్‌రావు, పీహెచ్ఓ దేవదానం, ఉపాధి పథకం ఎపిడి టి.శ్రీనివాస్ విశ్వనాథ్, వెలుగు ఏపీడి దేగలయ్య, జిసిడిఎం విజయశ్రీ, ఓఎస్డి బి.ఎస్.కుమార్, రంపచోడవరం తాసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, రంపచోడవరం మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, కోసూరి కాశీ విశ్వనాధ సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ వై.నిరంజనీ దేవి, అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం.చిన్ని బాబు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మండల పరిషత్ కార్యాలయానికి గణతంత్ర శోభ

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని, పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయానికి ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ ఆదేశాల మేరకు డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి పర్యవేక్షణలో మండల గ్రామ స్వర్ణాధికారి వై.శ్రీహరి, ఏఓ సత్యనారాయణమూర్తిల ఆధ్వర్యంలో విద్యుదీపాలతో అలంకరించారు. కార్యాలయం దీదీప్యమానంగా వెలుగుతూ చూపరులను ఆకట్టుకుంది.

# పెరవలి మండల అధికారులకు అవార్డుల పంట

**– 77వ గణతంత్ర దినోత్సవ అవార్డులు అందుకున్న పెరవలి మండల అధికారులు**




**పెరవలి, మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాజమహేంద్రవరం జిల్లా కేంద్రంగా రాజ మహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 2025-26 సంవత్సరములో చేసిన విశిష్ట సేవలకు గాను పెరవలి మండల అధికారులకు అధిక సంఖ్యలో గణతంత్ర దినోత్సవ వేడుక అవార్డులు వచ్చాయి. జనవరి 26వ తేదీ సోమవారం వై.మేఘ స్వరూప్ గౌరవ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, తూ.గో.జిల్లా, ఐ.ఎ.ఎస్ వారి చేతుల మీదుగా ఉత్తమ ప్రభుత్వ అధికారిగా పెరవలి ఎంపీడీవో కే ఉమా రాజ్యలక్ష్మి, పెరవలి మండల స్పెషల్ ఆఫీసర్ సునీల్ వినయ్,పంచాయతీరాజ్ ఏఈ భగవన్నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, ఉత్తమ సామాజిక కార్యకర్తగా వశిష్ట వినియోగదారుల సంఘం పెరవలి మండలం కన్వీనర్ ఉదయ భాస్కర రావు, ఉత్తమ వీఆర్వోగా పెరవలి వీఆర్వో ఉత్తమ అధికారులుగా మండల విద్యాశాఖ అధికారి వన్ నూర్జహాన్ మండల విద్యాశాఖ అధికారి 2 స్వరూప్, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పని చేయుచున్న కేజయమని అవార్డులు అందుకున్నారు. ఇలా ఒకేసారి పెరవలి మండలం నుంచి ఇంతమంది అధికారులకు అవార్డు లు రావడం పట్ల మండల నాయకులు అధికారులు అనధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ మాకు సహాయ సహకారాలు అందిస్తున్న మండల లెవెల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యద ర్శులు, మండల ప్రజా పరిషత్ మినిస్టీరియల్ సిబ్బంది, విలేకరులకు, మరియు ప్రజా ప్రతినిధులకు ధన్యవాదములు తెలియజేశారు. ఎల్లప్పుడూ ఇదే కోఆర్డినేషన్‌తో మనందరం ముందుకు సాగుదాం అన్నారు.

## గిరిసీమలో ఘనంగా గణతంత్ర సంబరాలు



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ అడ్డతీగల మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలు మండల అధికారులు సిబ్బంది ఘనంగా నిర్వహిం చారు. అడ్డతీగల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో మెజిస్ట్రేట్ మురళి గంగాధర్ రావు జాతీయ పతాకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏపీవో చిరంజీవి రావు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సిఐ నరసింహమూర్తి ఎస్సై వినోద్ ఆధ్వర్యంలో జాతీయ పతాకానికి వందనం నిర్వహించారు. అడ్డతీగల ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద ప్రెసిడెంట్ హరిబాబుఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలు కార్యాలయాల వద్ద గణతంత్ర వేడుకలు నిర్వహించగా ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావుల త్యాగ ఫలంతో స్వాతంత్రం సిద్ధించిందని అటువంటి మహానుభావులను సర్వదా స్మరించుకోవాలని పిలుపు నిచ్చారు. భావితరాలకు వారి ఆశయాలను చిత్తశుద్ధితో అందిం చాలని పేర్కొన్నారు గణతంత్ర వేడుకలు సందర్భంగా అడ్డతీగల ఎంపీడీవో ఏ వివి కుమార్‌కి విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అవార్డును అందుకున్నారు. పలువురు మండల నాయకులు అధికారులు ఎంపీడీవో కుమార్‌కి అభినందనలు తెలియజేశారు.

## రెడ్ రోజ్ కాన్వెంట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– ముఖ్యఅతిథిగా తహసిల్దార్ కే.నిరంజన్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** రెడ్ రోజ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జనవరి 26వ తేదీ సోమవారం 77వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పెరవలి తాసిల్దార్ కే నిరంజన్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాల బాలికలు పలు దేశభక్తి గీతాలకు కనువిందుగా నృత్యాలు చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు తాసిల్దార్ నిరంజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ రోజ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బట్నం రవిబాబు, పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్, పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీలరాణి, ఏఎస్ఐ సూర్యచంద్రబాబు, ఇతర నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు స్కూలు విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు రాష్ట్ర గవర్నర్ ప్రశంసలు

**– స్పీకర్, పలువురు మంత్రులను మర్యాదపూర్వంగా కలిసిన సత్యం**




**అమరావతి/కాకినాడ, మేజర్ న్యూస్ :** రామచంద్రపురంలోని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసలు అందుకున్నారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ భవన్లో జరిగిన "ఎట్ హోమ్" కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వాసంశెట్టి సత్యం సోమవారం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ కు సత్యం వాసంశెట్టి పౌండేషన్ ద్వారా మెమంటో అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ రఘురామకృష్ణశీ రాజు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సమాజానికి అందిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గాను గవర్నర్ ఎట్ హోం కార్యక్రమానికి ఆహ్వానం అందడం తెలిసిన విషయమే. ఈ అరుదైన గౌరవంతో సమాజం పట్ల మరింత బాధ్యత పెరిగిందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వ్యాఖ్యానించారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో పయనించాలి





– అందరూ బాధ్యతతో దేశ ఐక్యతకు కృషి చేయాలి
– గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట/రావులపాలెం, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను తలచుకుని వారి అడుగుజాడల్లో రాజ్యాంగ స్ఫూర్తితో పయనించడమే ఆ మహానుభావులకు మనమిచ్చే నివాళి అని కొత్తపేట బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం వాడపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, పెద్ద రాజ్యాంగం, చెక్కుచెదరని రాజ్యాంగం కలిగిన దేశం భారతదేశమని, దేశానికి దశ, దిశా నిర్దేశం చేసిన గొప్ప రాజ్యాంగాన్ని అమలుపరచుకున్న రోజు జనవరి 26 అని కొనియాడారు. దేశభక్తిని పెంపొందించే విధంగా నాటి స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల యొక్క వేషధారణలో బాలలను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను పుణికి పుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. గాంధీజీ, నెహ్రూజీ, సుభాష్ చంద్రబోస్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు వంటి స్వాతంత్ర్య సమరయోధులందరినీ స్మరించుకుని వారి బాటలో పయనించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మన దేశం యొక్క గొప్పతనం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అన్నారు. భిన్నత్వ లో ఏకత్వం భారతదేశ ఘనతన్నారు. వివిధ మతాలు, జాతులు, కులాలు, భాషలు ఉన్నా మనందరం ఒక్కటే అని, మనమంతా భారతమాత ముద్దుబిడ్డలమని, మనది భారత జాతి.. ఆ తరువాతే మరేదైనా..ఏమైనా అనేది గుర్తించుకోవాలన్నారు. అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చెంది, దేశ ఐక్యతకు కృషి చేయాలన్నారు. నేటి విద్యార్థులంతా భావి భారత పౌరులుగా ఈ భావనలన్నీ ప్రోది చేసుకొని దేశ సేవకు పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య భారతావనికి రాజ్యాంగమే సుప్రీం



**శంఖవరం, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య భారతావనికి రాజ్యాంగమే సుప్రీమ్‌గా కొలుస్తామని జనసేన నేత, రైల్వే డివిజనల్ సలహా కమిటీ సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శంఖవరం మండలంలోని అన్నవరం గ్రామంలో గల రైల్వే స్టేషన్ నందు రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిధిగా గొర్లి నాగేశ్వరరావు పాల్గొని, మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మనకి రాజ్యాంగం అమలులోకి వచ్చి 77ఏళ్ళు పూర్తి అయిందని దేశంలో కార్య నిర్వాహక వ్యవస్థ, శాశన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ మధ్య ఎవరు గొప్ప అనే విషయం తలెత్తిన ప్రతీ సారి రాజ్యాంగం స్పష్టమైన సమాధానం చెప్పిందన్నారు. మన భారతదేశానికి రాజ్యాంగమే సుప్రీం, పవిత్ర గ్రంధం అని, ప్రతీ ఒక్కరు అనుసరించవలసిందేనన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యం నుండి పూర్తి స్వాతంత్ర్యం వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవం అని లిఖిత పూర్వకంగా అన్ని హక్కులు రూపొందించుకుని పూర్తి స్వాతంత్ర్యం సంపాదించామని తెలిపారు. అనంతరం గణతంత్ర దినోత్సవం పురష్కరించుకుని అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైల్వే చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ వి వి మురళీధర్, స్టేషన్ సూపరిటెండెంట్ పి సతీష్ కుమార్, ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ మోహన్ రావు, బి ఎస్ ఆర్ ఎన్ వెంకట్రావు, హౌస్ కీపింగ్ సూపర్వైజర్ జి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సేవలకు సత్కారం...

– పిఠాపురంలో పలువురు అధికారులకు ఉత్తమ సేవా అవార్డులు









**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురంలో పనిచేయుచున్న వివిధ శాఖలకు చెందిన అధికారులకు ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాకినాడ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ చేతులమీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. పిఠాపురం తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ)గా పనిచేయుచున్న ఆర్. వెంకటేష్ కు ఉత్తమ రెవిన్యూ అధికారి అవార్డు లభించింది. ఉత్తమ రెవిన్యూ అధికారి అవార్డు అందుకున్న ఆర్ ఐ వెంకటేష్ ను పలువురు అభినందించారు. పిఠాపురం బ్రాంచ్ కెనాల్ (పిబిసి) డీఈగా పనిచేయుచున్న సంతోష్ కుమార్‌కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. అవార్డు లభించడం పట్ల అవార్డు గ్రహీత సంతోష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అవార్డు గ్రహీతను అభినందించారు. పిఠాపురం మంగయమ్మ రావు పేట యూ పీహెచ్సిలో ఎంపీహెచ్‌వి (ఎమ్)గా పనిచేయుచున్న వై. రమేష్ కుమార్‌కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి వారి నుండి ఉత్తమ అవార్డ్ అందుకున్నారు. అవార్డు గ్రహీతను యూపీహెచ్‌సి వైద్యాధికారి డా.వై. వినయ్, వార్డు కౌన్సిలర్ రాజా మరియు సిబ్బంది అభినందనలు తెలియజేశారు. పిఠాపురం ఆర్‌ఆర్ బి హెచ్ ఆర్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న పల్లా సురేష్ కుమార్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. అవార్డును అందుకోవడం పట్ల అవార్డు గ్రహీత సురేష్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు గ్రహీతను పలువురు అభినందించారు.

## అంకితభావంతో పనిచేసిన అధికారులకు గుర్తింపు

– ప్రశంసా పత్రాలు అందుకున్న ఆర్డీవో, డీఎస్పీ, డీడీవోలు





**కొత్తపేట, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రం అమలాపురంలో సోమవారం నిర్వహించిన వేడుకల్లో కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్, డిఎస్పీ ఎస్.మురళీమోహన్, డివిజన్ అభివృద్ధి అధికారి ఎస్.టి.వి రాజేశ్వరరావు ఉత్తమ సేవా పురష్కార ప్రశంసా పత్రాలను కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అసాధారణమైన కృషి కనబరిచి, సంక్రాంతి ప్రభల ఉత్సవాలను ప్రతిష్టాత్మకచేపట్టి ప్రశాంతకరమైనా వాతావరణంలో జరిగేలా కృషిచేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారికి అభినందనలు తెలిపారు.

## పిఠాపురం సీఐకు డీజీపి కమండేషన్ డిస్క్ అవార్డు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్‌కు డీజీపీ కమండేషన్ డిస్క్ 2025 అవార్డు లభించింది. పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జి. శ్రీనివాస్‌కు విధి నిర్వహణలో చూపిన అత్యుత్తమ సేవలు, విధి నిబద్ధత, వృత్తిపరమైన నైపుణ్యం, ప్రజా భద్రత పరిరక్షణలో తీసుకున్న చర్యలు మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన ప్రతిభను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) వారి నుండి "డీజీపీ కమండేషన్ డిస్క్ 2025" పురస్కారం లభిం చింది. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో, కాకినాడ జిల్లా పోలీస్ అధికారి జి. బిందు మాధవ్ మరియు జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ అవార్డు పొందిన సందర్భంగా సీఐ జి. శ్రీనివాస్‌ను పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, సహచరులు అభినందించారు.

## శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీనగర్ ఆదిత్య స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు కాకినాడ స్థానిక శ్రీనగర్ ఆదిత్య స్కూల్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి నల్లమిల్లి శృతి రెడ్డి, ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేశారు. తదుపరి పతాకావిష్కరణ చేసి ప్రతిజ్ఞ పూనారు. డైరెక్టర్ నల్లమిల్లి శృతి రెడ్డి మాట్లాడుతూ దేశంపట్ల మనకున్న బాధ్యతను రిపబ్లిక్ డే గుర్తుచేస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ. టి. రమేష్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో మన వంతు పాత్రను గుర్తుచేసే రోజు ఈరోజు అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి మాట్లాడుతూ మనకు హక్కులతో పాటూ బాధ్యతలు కూడా వచ్చిన రోజు రిపబ్లిక్ డే అని అన్నారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామ పురోహితులు గోవిందవర్జులకు ఘన సన్మానం

**– పాల్గొన్న శ్రీవిఘ్నేశ్వర భజన కళాకారుల సంఘ సభ్యులు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింటలో వేంచేసియున్న చినరామాలయం (శెట్టిబలిజ రామాలయం) వద్ద ఆదివారం ఉదయం స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం మాఘ శుద్ధ సప్తమి పురస్కరించుకుని ఆదివారం ఉదయం 5 గంటల నుండి పుణ్యదంపతుల పూజా కార్యక్రమాలతో ఉదయం 6 గంటల నుండి ఏకాహాం కార్యక్రమం శెట్టిబలిజ సంఘ సభ్యులు, గ్రామ ప్రజల ధన సహాయంతో, గ్రామ పురోహితులు గోవిందవర్జుల శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యులు ఆధ్వర్యంలో శ్రీశివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు పర్యవేక్షణలో అత్యంత వైభవంగా ఈ ఏకాహాం కార్యక్రమం దిగ్విజయంగా ఆదివారం ఉదయం వరకు జరిగింది. ఈ ఏకాహాం కార్యక్రమంలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం, ఓంశక్తి మహిళా భజన సమాజం, శ్రీ షిరిడిసాయి మహిళా భజన సమాజలతో పాటు గుడివాడ, తూర్పుపాకలు, కాండ్రకోట గ్రామాల నుండి పలు భజన సమాజాలు పాల్గొన్నాయి. ముఖ్య అతిధులుగా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం పాలకసభ్యులు పాల్గొని, గ్రామపురోహితులు గోవిందవర్జుల శ్రీనివాసశర్మను శ్రీశివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు ఆధ్వర్యంలో, శెట్టిబలిజ సంఘ సభ్యుల పర్యవేక్షణలో భజన సమాజం సభ్యుల సమక్షంలో అత్యంత వైభవంగా ఘన సత్కారం చేశారు. దీనికి ముందు శ్రీశివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంఘం జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు ఆధ్వర్యంలో ఏకాహానికి విచ్చేసిన శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంఘం పాలక సభ్యులను సన్మానించడం జరిగింది. ప్రసాదరావు మాట్లాడుతూ శ్రీనివాసశర్మ గోరింట గ్రామంలో పౌరోహిత్యం చేస్తూ అనేక ఆలయాలు నిర్మించడానికి తోడ్పాటు అందించడం జరిగిందని, మేము ఏ కార్యక్రమం చేపట్టిన వెన్నంటి ఉండి ప్రతీ దైవ కార్యక్రమనికి ప్రోత్సహిస్తూన్నారని, శ్రీనివాసశర్మను సత్కరించడం మాకు ఎంతో ఆనందదాయకమని, ఈ ఘన సత్కారం మా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంఘం సభ్యులు చేతుల మీదుగా చేయడం చాలా సంతోషమని పేర్కొన్నారు. శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంఘం పాలక సభ్యులు, సన్మాన గ్రహిత శ్రీనివాసశర్మలు తెలుపుతూ ఈ ఏకాహాం కార్యక్రమమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేసి, ఇకముందు ఎన్నో కార్యక్రమాలు చేయాలని దృడ నిశ్చయంతో ముందుకు సాగుతున్న శ్రీశివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంఘం జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు, సంఘ సభ్యులకు వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు భజన కళాకారులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** స్థానిక రావులపాలెం శ్రీ చైతన్య పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా రీజినల్ ఇంచార్జ్ ఆర్ఐ నరేష్ విచ్చేసి ప్రిన్సిపాల్ జగదీష్‌తో కలిసి జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినమును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని, భారతదేశ రాజ్యాగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని, భారతదేశం ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర రాజ్యాంగముగా అవతరించడానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషి ఎంతో గొప్పదని, ఈ రాజ్యాగం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సూత్రాలకు నిదర్శనమని, విద్యార్థులందరూ ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు తప్పనిసరిగా పాటించాలని తెలియచేశారు. స్వాతంత్ర సమరయోధుల కృషిని, మన దేశ సరిహద్దులను కాపాడే సైనికులను, అన్నదాతల కృషిని తెలియజేసిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ గీతాలు, ఫ్యాన్సీ డ్రెస్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి అకాడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ వై.యెస్.ఎన్.మూర్తి, ఏవో రాజు, ప్రైమరీ ఇంచార్జ్ కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలనే బాటగా సాగుదాం!

**– అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** దేశభక్తి చాటుతూ, సేవా నిరతిని ప్రకటిస్తూ కాకినాడలో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. వినాయక నగర్‌లోని కిడ్స్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ పతాకం రెపరెపలాడింది.

**జాతీయ పతాక ఆవిష్కరణ – అధ్యక్షుడి పిలుపు**

క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ళ రత్నారావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పౌరుడు రాజ్యాంగం అందించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని, సామాజిక ఐక్యతతోనే దేశం పురోగమిస్తుందని పిలుపునిచ్చారు.

**క్రమశిక్షణే దేశాభివృద్ధికి మూలం : జిల్లా గవర్నర్**

ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గవర్నర్ అలై. పెంకే గోవిందరాజు మాట్లాడుతూ.. "గణతంత్ర దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు, మన ప్రజాస్వామ్య గొప్పతనాన్ని చాటే రోజు" అని పేర్కొన్నారు. అలయన్స్ క్లబ్ శరవణ చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజంలో మార్పునకు దోహదపడుతున్నాయని ఆయన కొనియాడారు.

**సేవా పథంలో అలయన్స్ క్లబ్**

పీడీజీ అలై. కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో సేవా సంస్థల పాత్రను వివరించారు. దేశభక్తిని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేయడంతో స్కూల్ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకుడు అలై. దిలీప్ కుమార్ సధనాని, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ అలై. పెంకే శివకుమార్, వైస్ ప్రెసిడెంట్ అలై. యడవిల్లి మురళీధర్, కోశాధికారి అలై. దామిశెట్టి శ్రీనివాసరావు మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు. చివరగా కార్యదర్శి అలై. డి.రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

# ఏషియన్ గేమ్స్ ట్రయల్స్‌లో 'శ్రీ అగస్త్య' విద్యార్థినికి రజత పతకం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ అగస్త్య పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న వై.శ్రావ్య గీతిక రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన 2వ ఫెడరేషన్ కప్ 2025-26, 3వ కిడ్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ & 20వ ఏషియన్ గేమ్స్ ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్ టైక్వాండో (కేటగిరీ 29కేజీ) బాలికల విభాగంలో రజత పతకం సాధించినట్లు శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ డి.నాగేశ్వరరావు (డిఎన్ఆర్) తెలిపారు. స్థానిక శాంతినగర్‌లోని శ్రీ అగస్త్య స్కూల్ వశిష్ట క్యాంపస్‌లో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో 20వ ఏషియన్ గేమ్స్ ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్‌లో రజత పతకం సాధించిన వై.శ్రావ్య గీతికను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేసింది.

ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జైపూర్ ఎస్ఎంఎస్ స్టేడియంలో జరిగిన టైక్వాండో ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్‌లో వై.శ్రావ్య గీతిక క్యారెట్ అండర్-29 కేజీ కేటగిరీలో పాల్గొని రజత పతకం సాధించడం పట్ల శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డి.శ్రీపల్లవి హర్షం వ్యక్తం చేసి మాట్లాడుతూ శ్రీఅగస్త్య విద్యాసంస్థల కరస్పాండెంట్ డి.నాగేశ్వరరావు (డిఎన్ఆర్) సూచనల మేరకు విద్యార్థులను విద్యతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక రంగాలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. టైక్వాండో ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్‌లో పతకం సాధించిన వై.శ్రావ్య గీతికను, కోచ్ హరికృష్ణ, విద్యార్థిని తండ్రి మురళీకృష్ణలను శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ కో-ఆర్డినేటర్ అల్లుమల్లు ఏలియ, క్యాంపస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## సమాచారశాఖ సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పురస్కారాలు






**కాకినాడ, మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయ ఇద్దరు సిబ్బంది ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. సోమవారం కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా టైపిస్టు కారం భారతి, ఆఫీస్ అసిస్టెంట్ కోరంగి గోపికృష్ణ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా ప్రశంసా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వీరికి సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ ఆర్వీఎస్ రామచంద్రరావు, ఏఈఐఈ సి.బాబురావు, డీఎల్పీఆర్వో పి.రవి, ఇతర కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ఉత్తమ సేవలకు పురస్కారాలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకుగాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, అలాగే ఆత్రేయపురం వీఆర్వో బి.పరంజ్యోతి, కట్టుంగ కార్యదర్శి చంద్రశేఖర్ లకు కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ ఎన్‌సిసి క్యాడెట్‌ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యాన్ని అందించడానికి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితం కారణమన్నారు. స్వాతంత్ర్యం మరియు స్వేచ్ఛ కంటే విలువైనది ఏదీ లేదని, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి అద్భుతమైన ఉదాహరణ అని పేర్కొన్నారు. 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన రాజ్యాంగం భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణరాజ్యంగా నిలబెట్టింది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే మౌలిక విలువలు మన దేశానికి బలమైన పునాది. 2047లో స్వాతంత్ర్య శతాబ్దిని చేరుకునే దిశగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో, 2026 జాతీయ అంశమైన 'వందేమాతరం' మన జాతీయ గేయం 150 సంవత్సరాలను గుర్తుచేస్తూ, స్వేచ్ఛ స్ఫూర్తిని దేశ నిర్మాణ కర్తవ్యంగా మార్చుకోవాలని పిలుపునిస్తుంది. జెఎన్‌టియుకె గత ఏడాదిలో డిజిటల్ ఇండియా కార్యక్రమాలు, ఈ–ఆఫీస్ వ్యవస్థలు, ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్, హ్యాకథాన్ విజయాలు, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్, అంతర్జాతీయ సహకారాలతో అకాడమిక్ పురోగతిని సాధించింది. క్వాంటం టెక్నాలజీ, ఏఐ & ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, ఈ–మొబిలిటీ వంటి సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ భవిష్యత్ అవసరాలకు మార్గం వేస్తున్నాయి. పరిశోధన, ఉద్ధమశీలత, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు రావాలి. రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు మౌలిక కర్తవ్యాలను పాటిస్తూ, స్థిరమైన అభివృద్ధి, సామాజిక బాధ్యత, జాతీయ ఐక్యతకు కృషి చేయాలి. క్రమశిక్షణ, అంకితభావం, నైతిక విలువలతో పని చేస్తే భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దగలం అని అన్నారు.

అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలతో ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమానికి యూనివర్శిటీ స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ.ఏ.కృష్ణమోహన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్‌డి ప్రొఫెసర్ డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్‌లు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని17 గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు వద్ద, గ్రామ సచివలయల వద్ద ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, ఎంపీపీ కుండ అన్నపూర్ణ; తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ డి.శ్రీరామచంద్రమూర్తి;

తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు; ఆత్రేయపురం లాకులు వద్ద జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు; పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎస్.రాము; మెర్లపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ మెర్ల రాము, కార్యదర్శి బి.వెంకట సురేష్; ఆయా గ్రామ సచివాలయల వద్ద కార్యాదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీపై ప్రజలకు పోలీసులు అవగాహన



రంపచోడవరం, మేజర్ న్యూస్ : పోలవరం (రంపచోడవరం) జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అవగాహన స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రోడ్ సేఫ్టీ అంశంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. పోలవరం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న ప్రదేశాలను పోస్టర్ల ద్వారా వివరించడంతో పాటు, గత సంవత్సరం 2025 లో రోడ్డు ప్రమాదాల కారణంగా సుమారు 112 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలియజేశారు. ప్రమాదాల తీవ్రతను తెలియజేసే చిత్రాలు, ప్రమాదాలకు ప్రధాన కారణాలు మరియు రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలను పోస్టర్ల రూపంలో ప్రదర్శించారు. అలాగే సైబర్ క్రైమ్ అంశాలపై ప్రత్యేకంగా నకిలీ లోన్ యాప్?లు, ఆన్?లైన్ ట్రేడింగ్ మోసాలు, హానికరమైన ఎపికె ఫైళ్లు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, జాబ్ స్కాంలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల బారిన పడిన వారు వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం పోలీస్ శాఖ తరఫున వాహనదారులకు 30 హెల్మెట్లను ఉచితంగా బహూకరించడంతో పాటు, రంపచోడవరం అంబేద్కర్ సెంటర్ నుండి రోడ్ సేఫ్టీ అవగాహన వాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నియమాలను పాటించి, తమ ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రోడ్ భద్రతా నియమాలు, వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) లో పోలీస్ సేవలకు సంబంధించి కరపత్రాలు పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి రంపచోడవరం – అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, చింతూరు ఏ.ఎస్.పి బి.హేమంత్, రంపచోడవరం ఎస్‌డీపీఓ జి.సాయి ప్రశాంత్, రంపచోడవరం సీఐ ఎన్. సన్యాసి నాయుడు, మారేడుమిల్లి సీఐ టిజిఎన్ ప్రసాద్, అడ్డతీగల సీఐ బి నరసింహామూర్తి, రాజవొమ్మంగి సీఐ ఎస్.గౌరీ శంకర్, రంపచోడవరం ఎస్ఐ వి.వెంకట్రావు, గంగవరం ఎస్ఐ వెంకటేష్, దేవిపట్నం ఎస్ఐ షరీఫ్, మారేడుమిల్లి ఎస్ఐ కె.శ్రీనివాసరావు, పోలీసులు పాల్గొన్నారు.

## పౌర సంబంధాల శాఖలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**– జాతీయ జెండాను ఆవిష్కరించిన డీడీ ఆర్వీఎస్ రామచంద్ర రావు**




**కాకినాడ, సూర్య ప్రతినిధి :** కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాధికారి (డిప్యూటీ డైరెక్టర్) ఆర్వీఎస్ రామచంద్రరావు కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, దేశాభివృద్ధిలో ప్రభుత్వ యంత్రాంగం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కుంటూ, రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.

ఈ వేడుకల్లో డివిజినల్ పీఆర్ఓ పి.రవి, ఏవీ సూపర్‌వైజర్ జి.ధర్మరాజు, లైబ్రేరియన్ ఎస్.కె.బి. అహ్మద్ బషీర్, సీనియర్ అసిస్టెంట్ ఇ.సురేష్, జూనియర్ అసిస్టెంట్ ఆర్.ఎస్.కుమార్, టైపిస్ట్ కె.భారతి, రికార్డ్ అసిస్టెంట్ పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది ఫోటోగ్రాఫర్ సిహెచ్.నరేష్, జె.సతీష్ బాబు, కె.గోపికృష్ణ, డి.సూర్యనారాయణ మూర్తి, కె.లక్ష్మీ కాంతం తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## ఉప్పాడ చీరలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు

**– ఎగ్జిబిషన్‌లో ఉప్పాడ చీరను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ**



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం కాకినాడ ఎస్పీ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన దినోత్సవ వేడుకల్లో హ్యాండ్లూమ్స్ స్టాల్ ఏర్పాటు చేశారు. ఉప్పాడ, కొత్తపల్లి గ్రామానికి చేనేత కార్మికులు నక్క సతీష్, అందే సత్య మనకంట లు ఏర్పాటు చేశారు. కాకినాడ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఎమ్మెల్సీ పద్మలు ఉప్పాడ చీరలు పరిశీలించారు. ఉప్పాడ చీరలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉందని, మరింత గుర్తింపు లభిస్తుందంటూ వాళ్లు కొనియాడారు.

## బడ్జెట్ సమావేశాల్లో జిల్లా వాణిని బలంగా వినిపిస్తా

**– కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రేపటినుండి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాకినాడ జిల్లా వాణిని బలంగా వినిపిస్తానని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గతంలో కాకినాడ జిల్లాకు కేటాయించిన ప్రాజెక్టులు పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల కోసం గళం వినిపిస్తానన్నారు. పార్లమెంటులో జనసేన పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై ఇప్పటికే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంపీలకు దిశా నిర్దేశం చేశారని, పార్లమెంటు ఉభయ సభల్లో కూటమి ఎంపీలతో కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలని పవన్ కళ్యాణ్ సూచించారని తెలిపారు.

సాధారణ బడ్జెట్‌తో పాటు ప్రవేశపెట్టనున్న రైల్వే బడ్జెట్లో కాకినాడ జిల్లాకు తగిన ప్రాధాన్యం దక్కేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# కలెక్టర్ నివాసంలో గణతంత్ర కాంతులు

# ఎట్ హోమ్ వేడుకలో ఆత్మీయ అనురాగాల జల్లు!




**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** గణతంత్ర దినోత్సవ వేళ జిల్లా ఇంచార్జి కలెక్టర్ క్యాంపు కార్యాలయం సరికొత్త శోభను సంతరించుకుంది. పాలకులకు, అధికారులకు మధ్య ఉన్న సమన్వయాన్ని, ఆత్మీయతను చాటుతూ జరిగిన 'ఎట్ హోమ్' కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆహ్లాద కరంగా సాగింది. జిల్లా ఇంచార్జి కలెక్టర్ దంపతులు సాదరంగా ఆహ్వాని స్తుంటే.. పాత,కొత్త జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అతిథులు ఆ ప్రాంగణాన్ని సందడిగా మార్చారు.

**ముచ్చట్ల మధ్య హై-టీ.. మురిపించిన స్వర విన్యాసాలు!**

హై-టీ విందుతో మొదలైన ఈ సమ్మేళనంలో ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు వనమాడి కొండ బాబు, పంతం నానాజీ, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు తదితరులు పాల్గొని కలెక్టర్ అపూర్వ భరత్‌కి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో అధికారుల కృషిని వారు కొనియాడారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. సంగీత విభావరి శ్రవణానందాన్ని పంచగా, అధికారుల ఉత్సాహం దానికి రెట్టింపు మెరుగులు దిద్దింది.

**ఆర్డీవో 'ఈల పాట'.. వేడుకలో అసలైన కిక్కు!**

ఈ వేడుకలో అసలైన హైలైట్ కాకినాడ ఆర్డీవో మల్లిబాబు. ఆయన గొంతు సవరించి ఈల పాట ప్రారంభించగానే ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగిపోయింది. అధికారులందరూ పని ఒత్తిడిని పక్కన పెట్టి, ఎంతో హుషారుగా ఈ ప్రదర్శనను తిలకించారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్ వంటి ఉన్నతాధికారులు కూడా ఈ ఉల్లాసభరిత వాతావరణంలో భాగస్వాములై గణతంత్ర స్ఫూర్తిని చాటారు.

## గణతంత్ర దినోత్సవ అవార్డు అందుకున్న వీఆర్వో సొంగరాజు



**పెరవలి, మేజర్ న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాజమహేంద్రవరం జిల్లా కేంద్రంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 2025-26 సంవత్సరములో చేసిన విశిష్ట సేవలకు గాను పెరవలి వీఆర్వో సొంగా రాజుకు గణతంత్ర దినోత్సవ వేడుక అవార్డు వచ్చింది. జనవరి 26వ తేదీ సోమవారం వై.మేఘ స్వరూప్ గౌరవ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, తూ.గో.జిల్లా, ఐ.ఎ.ఎస్ వారి చేతుల మీదుగా ఈ అవార్డును పెరవలి వీఆర్వో సొంగరాజు అందుకున్నారు.

## కొప్పవరంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కొప్పవరం గ్రామంలో ఉన్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణ్‌మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ సైనికుల సమక్షంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకా లక్ష్మణ్‌మూర్తి, వాకలపూడి మాజీ సర్పంచ్ గింజల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభదినం ప్రతి భారతీయుడికి గర్వకారణమని, స్వేచ్ఛ, సమానత్వం సోదరభావం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణతో పాటు ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, పారదర్శక పాలన లక్ష్యంగా కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాసరావు, సానా సతీష్ ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, డీఆర్‌యూసీసీ సభ్యులు ముత్యాల అనిల్‌కుమార్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం గడ్డపై రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




**- 77వ గణతంత్ర వేడుకల్లో అమరవీరుల త్యాగాల స్మరణ**
**- దేశభక్తి గీతాలు ఆలాపనతో మారుమ్రోగిన ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలు**
**- అభివృద్ధి పథంలో యువత అడుగులు వేయాలి**
**: ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్ పిలుపు**

**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుల రక్తతర్పణం, రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి వెరసి నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా వాయువులు. దేశం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న వేళ, ధవళేశ్వరంలోని పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్యాలయం దేశభక్తితో పులకించిపోయింది. సోమవారం ఉదయం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ మరియు ఎక్స్ అఫీషియో జాయింట్ కలెక్టర్ వి.అభిషేక్ ఐఏఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతిని ఉద్దేశించి ఉద్వేగభరిత ప్రసంగం చేశారు.

**-త్యాగాల పునాదులపై నిర్మితమైన గణతంత్రం**

జెండా ఆవిష్కరణ అనంతరం అభిషేక్ మాట్లాడుతూ, బ్రిటిష్ బానిస సంకెళ్లను తెంచి, భారతావనిని స్వతంత్ర దేశంగా నిలబెట్టడానికి ప్రాణాలర్పించిన భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. "గణతంత్రం అంటే కేవలం వేడుక కాదు, అది బాధ్యత. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులను కూడా సక్రమంగా నిర్వహించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సిద్ధిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

**-నేటి తరం - రేపటి ప్రగతి**

నేటి యువత కేవలం సాంకేతికతకే పరిమితం కాకుండా, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పోలవరం వంటి మహా ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని, క్రమశిక్షణతో కూడిన కష్టపడే తత్వం యువతలో ఉండాలని ఆకాంక్షించారు.

-ఘనంగా సత్కారాలు - అంకితభావానికి గుర్తింపు

ఈ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ కార్యాలయం, భూసేకరణ కార్యాలయం, ఆర్ అండ్ ఆర్ తదితల విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.ఎ టు స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) టి.ఆర్ రాజేశ్వరరావు, రాజమహేంద్రవరం భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శుభం నౌక్వాల్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కొరకు అనేకమంది ప్రాణాలర్పించి మనకు స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా 26 జనవరి 1950 సంవత్సరంలో మన భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమల్లోకి రావడం జరిగిందని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల వారి కోసం రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఈ రిజర్వేషన్ ద్వారా బడుగు బలహీనవర్గాల వారికి రాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసి అమలు జరుగుతున్నాయని అదేవిధంగా గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు ప్రత్యేకమైన కొన్ని హక్కులు రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ఉద్యోగాలకు రిజర్వేషన్ అదేవిధంగా రాజకీయ పదవుల్లో కూడా రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని పౌరులందరికీ గణతంత్ర దినోత్సవము శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారిని ఎం.సావిత్రి, తాసిల్దార్ పి. బాలాజీ, డిప్యూటీ తాసిల్దారులు త్రిమూర్తులు, శివ, సునీత, శ్రీధర్, జిలానీ, సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్లు అలెగ్జాండర్, దాసు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పెరవరం గ్రామానికి శానిటరీ ఆటో అందజేత




**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** మండలంలోని పేరవరం సచివాలయం వద్ద సోమవారం ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథులుగా మాజీ మండల టిడిపి అధ్యక్షులు ముల్లపూడి భాస్కరరావు పాల్గొని శాసనసభ్యులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాలతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ పథకం కింద పెరవరం గ్రామానికి శానిటరీ ఆటో అందించారు. జాతీయ పతాకాన్ని సర్పంచ్ గంటి విజయ భారతి, నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలో పరిశుభ్రతను, పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజా సంక్షేమం మరియు గ్రామాభివృద్ధి పట్ల మీ నిబద్ధత అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, సత్యనారాయణ, కార్యదర్శి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి సోమవారం ఉండ్రాజవరం మండలం వెలివెన్నుకు చెందిన బూరుగుపల్లి తాతారావు, అనసూయ దేవి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,00,116లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# ఉత్తమ జిల్లా అధికారిగా తూతిక శ్రీనివాస విశ్వనాథ్



రంపచోడవరం, మేజర్ న్యూస్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం అమలులో జిల్లాలో ఉత్తమ సేవలు అందించినందుకు పోలవరం జిల్లా ఉత్తమ జిల్లా అధికారిగా తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఎంపికయ్యారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, ఇతర అధికారులు చేతులు మీదుగా శ్రీనివాస విశ్వనాథ్ ఉత్తమ జిల్లా అధికారిగా అవార్డు అందుకున్నారు. రంపచోడవరం డివిజన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టరుగా భాధ్యతలు తీసుకున్న నాటినుండి ఉపాధిహామీ పథకం శ్రామికులకు మేలు జరిగేవిధంగా వారి సంక్షేమానికి శ్రీనివాస విశ్వనాథ్ కృషి చేస్తున్నారు. భారత రక్షణ రంగం (నేవీ)లో 15 సంవత్సరాలు పనిచేసిన తర్వాత శ్రీనివాస విశ్వనాథ్ గ్రూప్ - 1లో ఎంపికై అనతికాలంలో మంచి అధికారిగా పేరు సంపాదించడమే కాక, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు, పేదలకు అందజేయడంలో ముందుంటూ పలువురు ప్రశంసలు అందుకున్నారు. ఉద్యోగ విధులతో పాటుగా సామాజిక సేవలో చురుకుగా పాల్గొనే శ్రీనివాస విశ్వనాథ్ పేదల మనిషిగా పేరు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దివ్యంగ, వితంతు, వృద్ధాప్య, చేనేత, గీత సామాజిక భద్రతా పింఛను పథకానికి 'ఎన్టీఆర్ భరోసా' అనే పేరును వీడియో కాన్ఫెరెన్సులో సూచించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు అందుకుని రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు.

సమాజానికి, పేదలకు ఎన్నో సేవలు అందిస్తున్న ఎపిడి శ్రీనివాస విశ్వనాథ్‌కు గతంలో అమెరికాలోని దాన సంస్థ 2014లో 'వారియర్ అఫ్ పూర్' పురస్కారం ఇచ్చి సత్కరించింది. అలాగే 2015లో సోషల్ సర్వీస్ విభాగంలో శ్రీనివాస విశ్వనాథ్ విశ్వకళా మండలి నుండి 'ట్రూ ఇండియన్' అవార్డు అందుకున్నారు. అంతేకాకుండా శ్రీసత్యసాయి సేవ పురస్కారం, సర్ ఆర్థర్ కాటన్ జాతీయ పురస్కారం, గత గోదావరి మహాపుష్కరాలలో ఉత్తమ అధికారిగా ప్రభుత్వం నుండి, దళిత, గిరిజన, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్నారని 2016లో హైదరాబాద్, సుందరయ్య కేంద్రంలో అంబేద్కర్ జాతీయ పురస్కారం, ఇలా పలు సంస్థల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక పురస్కారాలు అందుకున్నారు. శ్రీనివాస విశ్వనాథ్ సేవలను గుర్తించి అమెరికాలోని అండ్రూస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు. ప్రస్తుతం పోలవరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హోదాలో శ్రామికులకు సకాలంలో పని కల్పిస్తూ, శ్రామికులు చేసిన పనికి జిల్లాలో అత్యధిక వేతనాలు కల్పిస్తూ జీ-రామ్-జీ పథకాన్ని క్షేత్రస్థాయిలో ఆదివాసీలకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నందుకు గాను శ్రీనివాస విశ్వనాథ్ ఉత్తమ జిల్లా అధికారిగా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఏపిడి శ్రీనివాస విశ్వనాథ్‌ను పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రశంసించారు.

# 28 నుండి సత్య జ్ఞాన తీర్థ ఆరాధన ఉత్సవాలు



కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రీ మధ్వాచార్యుల పరంపరలో ఉత్తరాది మఠ 37వ పీఠాధిపతులైన శ్రీ సత్య జ్ఞాన తీర్థ ఆరాధన ఉత్సవాలు ఈనెల 28 నుండి 31 వరకు రాజమండ్రి గోదావరి తీరంలో ఉన్న ఉత్తరాది మఠ ప్రాంగణంలోని శ్రీ సత్య జ్ఞాన తీర్థుల మూల బృందావనానికి ఆరాధన కార్యక్రమాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేసినట్లు మఠాధికారి సుధా పండితులు విజయసింహాచార్ తెలిపారు.

శ్రీ సత్య జ్ఞాన తీర్థ స్వామీజీ దైవీగుణ సంపన్నులు, జ్ఞాన భక్తి వైరాగ్యముల త్రివేణి సంగమ మే వారి జీవితమని వివరించారు.

1912 మాఘ శుద్ధ ఏకాదశి నాడు గోదావరి తీరంలో బృందావన ప్రవేశము చేశారని శ్రీ సత్య జ్ఞానతీర్థుల పూర్వాశ్రమ వంశీకులు సుధా పండితులు శ్రీనాధాచార్యుల మార్గదర్శ కములో భక్తుల సహకారంతో నాలుగు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ఈ ఆరాధన సందర్భంగా సంపూర్ణ సేవ, మహాసేవ, అన్నసంతర్పణ సేవ, అలంకార సేవ, సర్వసేవ, పంచామృత సేవ వంటి సేవా కార్యక్రమాలు జరుగుతాయని వీటిలో భక్తులు పాల్గొని సేవలు నిర్వహించుకోవలసిందిగా విజయ సింహాచార్ కోరారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కొరకు అనేకమంది ప్రాణాలర్పించి మనకు స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా 26 జనవరి 1950 సంవత్సరంలో మన భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలులోకి రావడం జరిగిందని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల వారి కోసం రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఈ రిజర్వేషన్ ద్వారా బడుగు బలహీనవర్గాల వారికి రాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసి అమలు జరుగుతున్నాయని అదేవిధంగా గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు ప్రత్యేకమైన కొన్ని హక్కులు రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ఉద్యోగాలకు రిజర్వేషన్ అదేవిధంగా రాజకీయ పదవుల్లో కూడా రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని పౌరులందరికీ గణతంత్ర దినోత్సవము శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారిని ఎం.సావిత్రి, తాసిల్దార్ పి. బాలాజీ, డిప్యూటీ తాసిల్దారులు త్రిమూర్తులు, శివ, సునీత, శ్రీధర్, జిలానీ, సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్లు అలెగ్జాండర్, దాసు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



గోపాలపురం, మేజర్ న్యూస్ : గోపాలపురం మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం సమానత్వం న్యాయం విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు. దేశాన్ని ముందుకు నడిపించే మార్గదర్శంగా మన భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను యువతీ యువకులకు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ మనోహర్, జడ్పీటీసీ కాకర్ల లలిత, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మండల జనరల్ సెక్రటరీగా తోట శశి కుమార్



ఎటపాక, మేజర్ న్యూస్ : వైసీపీ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ అధిష్టానం నూతన కమిటీలను సోమవారం విడుదల చేసింది. పోలవరం జిల్లా ఎటపాక మండల జనరల్ సెక్రటరీగా తోట శశి కుమార్‌ను నియమిస్తూ వైసీపీ పార్టీ అధిష్టానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తోట శశి కుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి మండల జనరల్ సెక్రటరీగా ఎంపిక కావడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌కు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలకు రుణపడి ఉంటానని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని, నూతన మండల అధ్యక్షులు ఆకుల రామారావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సహాయ సహకారాలతో మండల పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. తోట శశికుమార్ వైసీపీ పార్టీ మండల జనరల్ సెక్రటరీగా ఎంపిక అయిన సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గుండాల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పెరవరం గ్రామానికి శానిటరీ ఆటో అందజేత




ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని పేరవరం సచివాలయం వద్ద సోమవారం ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథులుగా మాజీ మండల టిడిపి అధ్యక్షులు ముల్లపూడి భాస్కరరావు పాల్గొని శాసనసభ్యులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాలతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ పథకం కింద పెరవరం గ్రామానికి శానిటరీ ఆటో అందించారు.

జాతీయ పతాకాన్ని సర్పంచ్ గంటి విజయ భారతి, నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలో పరిశుభ్రతను, పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజా సంక్షేమం మరియు గ్రామాభివృద్ధి పట్ల మీ నిబద్ధత అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, సత్యనారాయణ, కార్యదర్శి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.